ఆంధ్రజ్యోతి
andhrajyothy.com సోమవారం ఉష్ణోగ్రత గరిష్ఠం 37.1 ; కనిష్ఠం 20.3

నిజామాబాద్
జిల్లా వార్తలు
3
మంగళవారం 20 ఫిబ్రవరి 2024

ఆర్టీసీ దుకాణాల కోసం టెండర్ల ఆహ్వానం

సుభాష్‌నగర్, ఫిబ్రవరి 19: నిజామాబాద్ రీజియన్ పరిధిలో వివిధ డిపోల్లో గల బస్ స్టేషన్‌లలో 62 షాపులు, ఖాళీ స్థలాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆర్ఎం జానిరెడ్డి తెలిపారు. టెండర్ ఫారంలు సంబంధిత డిపో కార్యాలయం నుంచి ఈనెల 21 నుంచి 29వరకు పొందవచ్చని తెలిపారు. మార్చి 1 ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు రీజియన్ మేనేజర్ కార్యాలయంలో సమర్పించి రసీదు తీసుకోవాలన్నారు. అదేరోజు 3గంటలకు టెండర్ బాక్స్ ఓపెన్ చేయనున్నామని తెలిపారు.



'పార్లమెంట్'కు సన్నద్ధం

- ఎంపీ ఎన్నికలకు సిద్ధమవుతున్న పార్టీలు
- ప్రధాన సమస్యలే ఎజెండాగా ప్రచారం
- ఎన్‌సీఎస్ఎఫ్, పసుపు బోర్డు ప్రధాన అంశాలు
- బీజేపీ క్లస్టర్ సమావేశాలు నేటి నుంచి షురూ

నిజామాబాద్, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): పార్లమెంట్ ఎన్నికలకు రంగం సిద్ధమవుతుండగా ప్రధాన పార్టీల నేతలు ప్రచారంపై దృష్టిపెడుతున్నారు. పార్లమెంట్ పరిధిలోని సమస్యలను తెరపైకి తెస్తున్నారు. పసుపు బోర్డు, నిజాంషుగర్ ఫ్యాక్టరీ అంశాలను ఎజెండాగా చేసుకుని ముందుకు వస్తున్నాయి. బీజేపీ మంగళవారం నుంచి క్లస్టర్ వారీగా ప్రచారాన్ని మొదలుపెడుతుండగా కాంగ్రెస్ పార్టీ నేతలు సిద్ధమవుతున్నారు. పార్టీ అభ్యర్థిని ఇంకా ఖరారుచేయకున్నా సిట్టింగ్ ఎంపీని టార్గెట్ చేస్తూ ఆరోపణలు కొనసాగిస్తున్నారు. ప్రధాన అంశాలతో ముందుకువెళ్లేందుకు సన్నద్ధమవుతున్నారు. పార్లమెంట్‌కు పోటీచేసేందుకు బీఆర్ఎస్ నిర్ణయం తీసుకున్నా ఇంకా ఏర్పాట్లలో నిమగ్నమంకాలేదు. ఎన్నికలు ఈ మూడు పార్టీల మధ్యే నియోజకవర్గంలో పోటీ ఉన్నా రైతులు, బీడీ కార్మికులు, మహిళలే ఎజెండాగా ముందుకుపోయేందుకు అన్ని పార్టీల నేతలు ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

ఎన్నికల్లో కీలకంగా పలు అంశాలు

నిజామాబాద్ పార్లమెంట్ ఎన్నికలు వచ్చిన ప్రతీసారి కొన్ని అంశాలు కీలకమవుతున్నాయి. వాటి ఆధారంగానే ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. ప్రజలు కూడా ఆయా పార్టీలకు మద్దతు పలుకుతున్నారు. ఎన్నికైన తర్వాత ఆ అంశాలకు ప్రాధాన్యం ఇవ్వకంటే వచ్చే ఎన్నికల్లో ఇతర పార్టీలకు పట్టంకడుతున్నారు. గత ఎన్నికల సరళిని పరిశీలిస్తే ఏ పార్టీకి పూర్తిస్థాయిలో పార్లమెంట్ పరిధిలోని ప్రజలు మూడుసార్లు హ్యాట్రిక్ వచ్చే విధంగా అవకాశం ఇవ్వలేదు. టీడీపీ ఏర్పాటుకు ముందు కాంగ్రెస్‌కు అవకాశమిచ్చినా, ఆ తర్వాత మారుతూ వచ్చింది. టీడీపీ, కాంగ్రెస్ పార్టీల నేతలే ఎంపీలుగా ఎన్నికవుతూ వస్తున్నారు. ఒక(రెండుసార్లు మద్దతు పలికినా, మూడోసారి అవకాశం ఇవ్వలేదు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడక ముందు యూపీఏ అధికారంలో ఉన్న సమయంలో వరుసగా రెండుసార్లు కాంగ్రెస్‌కు అవకాశం ఇచ్చారు. ఎంపీగా మధుయాష్కిగౌడ్‌ను గెలిపించారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదట బీఆర్ఎస్‌కు, తర్వాత బీజేపీకి అవకాశం ఇచ్చారు. ఈ రెండు దశాబ్దలకాలంలో ఎన్నికలను పరిశీలిస్తే ప్రతీ ఎన్నికల్లో కొన్ని అంశాలు కీలకంగా మారాయి. ప్రధానంగా పసుపు బోర్డు ఏర్పాటు, పసుపునకు మద్దతు ధర, ఎర్రజొన్న రైతుల సమస్యలు, బోధన్, ముత్యంపేటలోని నిజాంషుగర్ ఫ్యాక్టరీలు, బీడీ కార్మికులు, గల్ఫ్ కార్మికుల సమస్యలు ఎజెండాగా మారాయి. అవే కీలకంగా ఆయా పార్టీలకు ఎజెండాలుగా మారి గెలిపించాయి. ప్రధాన అంశాలుగా ఉన్న పసుపు బోర్డు, పసుపునకు మద్దతు ధర, నిజాంషుగర్ ఫ్యాక్టరీ తెరిపించడం వంటి ప్రధాన సమస్యలు ఈ ఎన్నికల్లో కూడా కీలక అంశాలుగా మారనున్నాయి. పసుపుబోర్డు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రధాని నరేంద్రమోదీ శాసన సభ ఎన్నికలకు ముందే ప్రకటించారు. ఆ ప్రకటన ఆధారంగా కేంద్రం గెజిట్‌ను విడుదలచేసింది. నిధులను కూడా విడుదల చేస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. దీంతోపాటు పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ప్రకటించారు. గత ఎన్నికల్లో ఎంపీగా పోటీచేసిన అర్వింద్ హామీ ఇవ్వగా పదవీకాలం పూర్తిలోపు బోర్డుపై కేంద్రంతో ప్రకటన చేయడంతోపాటు ఏర్పాటు చేసినట్లు ప్రకటించారు. బోర్డు ఎక్కడ ఏర్పాటు చేస్తారో ఇంకా ప్రాంతాన్ని ప్రకటించకున్నా రైతులకు అనుకూలంగా ఉండే నిజామాబాద్‌లోనే ఏర్పాటు చేస్తారని ఎంపీ అర్వింద్ ప్రకటించారు.

నేటి నుంచి క్లస్టర్ వారీగా బీజేపీ ప్రచారాలు

కొన్ని రోజులలోగా పార్లమెంట్ పరిధిలో ఎంపీ అర్వింద్ పర్యటిస్తున్నారు. పసుపు రైతులకు అనుకూలంగా మరిన్ని చర్యలు చేపడతామని చెబుతున్నారు. పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నుంచి క్లస్టర్ వారీగా ప్రచారాన్ని మొదలుపెడుతున్నారు. నిర్మల్ జిల్లా ముథోల్‌లో అస్సాం ముఖ్యమంత్రి ఈ ప్రచారాన్ని ప్రారంభించనున్నారు. ఆదిలాబాద్ జిల్లాలో మొదలై నిజామాబాద్ జిల్లా బోధన్‌లో ఈ ప్రచారం ముగియనుంది. మూడు పార్లమెంట్ పరిధిలో 21 నియోజకవర్గాల్లో ఈ ప్రచారం కొనసాగించనున్నారు. ఈ ప్రచారంలో పార్టీ నేతలంతా పాల్గొనేవిధంగా ఏర్పాట్లు చేశారు. మిగతా పార్టీల కంటే ముందుగానే బీజేపీ ఎన్నికల ప్రచారం ప్రారంభించడంతోపాటు అన్ని రాష్ట్రాల నుంచి సీనియర్ బీజేపీ నేతలు పాల్గొనేవిధంగా ఏర్పాట్లు చేస్తున్నారు.

రాష్ట్ర పథకాలే ఎజెండాగా కాంగ్రెస్ ముందుకు

పార్లమెంట్ పరిధిలో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ఎజెండాగా చేసుకుని కాంగ్రెస్ ముందుకెళ్లేందుకు ఏర్పాట్లు చేసుకుంటుంది. ప్రజల మద్దతుతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఈ దఫా ఎక్కువ పార్లమెంట్ స్థానాలను గెలుచుకునేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు తమకు కలిసివచ్చే అవకాశం ఉండటంతో వాటిని ప్రధాన ఎజెండాగా చేసుకుని ముందుకు వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. కేంద్రం ప్రకటించిన పసుపు బోర్డును నిజామాబాద్‌లోనే ఏర్పాటు చేయాలని పార్టీ నేతలు కోరుతున్నారు. ఈ మేరకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు కేంద్రానికి లేఖ రాశారు. త్వరగా ఏర్పాటు చేయాలని కోరారు. నిజామాబాద్‌తో పాటు వరంగల్, ఇతర పసుపు అమ్మే మార్కెట్‌లో ధరలు తగ్గకుండా అధికారులతో పర్యవేక్షిస్తున్నారు. తమకు పసుపు రైతుల మద్దతు ఉండేవిధంగా ప్రయత్నాలు చేస్తున్నారు. బీడీ కార్మికులకు రావాల్సిన కరువుభత్యాన్ని కూడా పెంచడంతో వారి సమస్యలను పరిష్కరిస్తామని ప్రకటనలు చేస్తున్నారు. రాష్ట్రంలోని మూడు నిజాంషుగర్ ఫ్యాక్టరీల సమస్యలను పరిష్కరించేందుకు పరిశ్రమల శాఖ మంత్రి ఆధ్వర్యంలో కేబినెట్ సబ్ కమిటీని నియమించారు. ఎన్నికల షెడ్యూల్ లోపే బోధన్, ముత్యంపేట, మెదక్ ఫ్యాక్టరీలను పరిశీలించనున్నారు. చెరుకు రైతుల మద్దతును కూడగట్టే ప్రయత్నాలు చేస్తున్నారు. పార్లమెంట్ పరిధిలో అత్యధికంగా ఉన్న గల్ఫ్ కార్మికుల మద్దతు కూడకట్టుకునేందకు ప్రయత్నాలు చేస్తున్నారు.

ఏర్పాట్లకే బీఆర్ఎస్ పరిమితం

ఈ రెండు పార్టీలు మందుస్తుగానే పార్లమెంట్ ఎన్నికల కోసం సన్నద్ధమవుతుండగా బీఆర్ఎస్ నేతలు మాత్రం ఇంకా ఏర్పాట్లలోనే ఉన్నారు. గత నెలలో పార్లమెంట్ పరిధిలోని నేతలతో వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సమీక్షించినా.. నియోజకవర్గాల వారీగా ఇంకా సమీక్ష చేయలేదు. పార్టీ నుంచి ఎవరు పోటీ చేస్తారో ఇంకా నిర్ణయించలేదు. కేడర్‌కు దిశానిర్దేశం చేయడం లేదు. ఇదే సమయంలో బీఆర్ఎస్‌కు చెందిన కౌన్సిలర్లు, కార్పొరేటర్‌లు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సొసైటీ చైర్మన్‌లు కొందరు పార్టీని వీడీ ఇతర పార్టీల్లో చేరుతున్నారు. ఆయా నియోజకవర్గాల్లో సమీక్షించి నేతలతో సమన్వయం చేయకపోవడం వల్ల ఎక్కువ మంది స్తబ్దంగా ఉన్నారు. ఎన్నికల షెడ్యూల్ లోపే నియోజకవర్గాల వారీగా సమావేశాలు నిర్వహించేందుకు సిద్ధమవుతున్నాట్లు పార్టీ నేతలు చెబుతున్నారు.





- వీసీలో పాల్గొన్న కలెక్టర్, ఇతర అధికారులు

ఓటరు జాబితాను పకడ్బందీగా పరిశీలించాలి

- తప్పిదాలకు ఆస్కారం లేకుండా చూడాలి
- పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి
- రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్

నిజామాబాద్ అర్బన్, ఫిబ్రవరి 19: ఓటరు జాబితాల్లో ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా పకడ్బందీ పరిశీలన జరపాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ సూచించారు. జాబితాలో మార్పులు, చేర్పులు, పేర్ల తొలగింపునకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. పార్లమెంటు ఎన్నికల సన్నద్ధతలో భాగంగా సోమవారం వీడియో కాన్ఫరెన్సు ద్వారా జిల్లా కలెక్టర్లు, రిటర్నింగ్ అధికారులతో సీఈవో సమీక్ష నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న ఫారం- 6, ఫారం-7, ఫారం-8 దరఖాస్తులను రోజువారీగా పరిశీలిస్తూ వెంట వెంటనే పరిష్కరించే లా చూడాలన్నారు. వాటిని ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయించాలని కొత్తగా నమోదైన ఓటర్లకు నిర్ణీత గడువులోగా గుర్తింపు కార్డులు చేరేలా పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ ఓటరు ఐడీని హెల్ప్‌లైన్ యాప్ ద్వారా కూడా డౌన్‌లోడ్ చేసుకునే విషయాన్ని ఓటర్లకు తెలియజేస్తూ విస్తృత ప్రచారం చేయాలన్నారు. సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను జాగ్రత్తగా గుర్తించాలని, వయోవృద్ధులు, సెక్స్‌వర్కర్లు, దివ్యాంగుల ఓటర్లను గుర్తించేందుకు వారు పోలింగ్‌లో పాల్గొనేలా ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఇంటింటి సర్వే చేయాలన్నారు. ముఖ్యంగా 18-19 సంవత్సరాల వయసు కలిగిన యువతీ, యువకులు తప్పనిసరిగా ఓటర్ల జాబితాలో పేర్లు నమోదు చేసుకునేలా ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని కళాశాలలో స్పెషల్ క్యాంపేన్ చేపట్టాలన్నారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను వేగవంతం చేయాలని పోలింగ్, కౌంటింగ్ ఏర్పాట్లు, సిబ్బంది నియామకాలు వారికి శిక్షణ తరగతులు ఎంసీఎంసీ కమిటీ ఏర్పాటు, పోస్టల్ బ్యాలెట్ కోసం అవసరమైన బ్యాలెట్ పత్రాల ముద్రణ తదితర పనులను చేపట్టాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి చేపడుతున్న చర్యలు ఎప్పటికప్పుడు తమకు నివేదికల ద్వారా నివేదించాలన్నారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించాలన్నారు. వీసీ అనంతరం కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు ఈఆర్‌వోలతో సమీక్ష జరిపారు. ఓటరుజాబితా పక్కాగా రూపొందించేలా చూడాలని 18,19 సంవత్సరాల వారు ఏ ఒక్కరూ ఓటరు జాబితాలో తప్పిపోకుండా చూడాలన్నారు. ఈ వీసీలో అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ మకరంద్, జిల్లా ఎన్నికల నోడల్ అధికారి సురేష్‌కుమార్, ఆర్డీవోలు రాజేంద్రకుమార్, రాజగౌడ్, వినోద్ కుమార్, భుజంగరావ్, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.



రోడ్డుపైనే వారసంత

- నిజామాబాద్-డిచ్‌పల్లి ప్రధాన రోడ్డుపైనే వ్యాపారుల విక్రయాలు
- ప్రతీ బుధవారం ట్రాఫిక్ జాంతో స్థానికులకు తప్పని ఇబ్బందులు
- మార్కెట్‌ను మరోచోటుకు తరలించాలని డిమాండ్





సంతలో రోడ్డుపైనే సామగ్రి విక్రయిస్తున్న వ్యాపారులు

డిచ్‌పల్లి, ఫిబ్రవరి 19: మండల కేంద్రంలో ప్రతి బుధవారం నిర్వహిస్తున్న సంతతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. వ్యాపారులు రోడ్డుపైనే విక్రయాలు చేపట్టడంతో స్థానికులు రాకపోకలకు ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. డిచ్‌పల్లి- నిజామాబాద్ ప్రధాన రహదారికి ఇరువైపులా ప్రతి బుధవారం సంత జరుగుతోంది. అయితే ఈ సంత కారణంగా నిజామాబాద్ ప్రధాన రోడ్డును ఆక్రమించి వ్యాపారులు విక్రయాలు చేయడంతో స్థానికులకు, ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. తరచూ ట్రాఫిక్ జాం ఏర్పడుతోంది. రాత్రి సమయాల్లో ప్రమాదాలు సైతం జరుగుతున్నాయి. దీంతో వారసంతను ఇబ్బందులు లేని చోటుకు మార్చాలని స్థానికులు పంచాయతీ సిబ్బందిని కోరుతున్నారు. ఈ సంతకు డిచ్‌పల్లితో పాటు కామారెడ్డి, భీమ్‌గల్, ఆర్మూర్, ప్రాంతాలకు చెందిన వ్యాపారులు విక్రయాలు జరుపుతుంటారు. మార్కెట్ షెడ్డు లేక కాలనీల్లో వ్యాపారులు విక్రయాలను కొనసాగిస్తున్నారు. కాగా, సంతకు వచ్చేవారు కనీస వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారు. మూత్రశాలలు, మరుగుదొడ్లతోపాటు తాగునీటి సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు.

- వర్చువల్‌గా ప్రారంభించనున్న ప్రధాని మోదీ
- హాజరు కానున్న ఎంపీ అర్వింద్, ఎమ్మెల్యే ధన్‌పాల్

నేడు కేంద్రీయ విద్యాలయం ప్రారంభం

నిజామాబాద్‌అర్బన్, ఫిబ్రవరి 19: నగరంలోని ఖిల్లా ప్రాంతంలో నూతనంగా నిర్మించిన కేంద్రీయ విద్యాలయంను మంగళవారం వర్చువల్‌గా ప్రధాని నరేంద్రమోదీ ప్రారంభించనున్నారు. జమ్మూ నుంచి వర్చువల్‌గా దేశవ్యాప్తంగా పలు కేంద్రీయ విద్యాలయాలను ప్రధాని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో కలిసి ప్రారంభించనున్నారు. 11గంటలకు జరగనున్న ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానికంగా జరిగే కార్యక్రమంలో నిజామాబాద్ పార్లమెంటు సభ్యుడు ధర్మపురి అర్వింద్, అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారయణ, కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు తదితరులు పాల్గొననున్నారు.



ప్రారంభానికి సిద్ధమైన కేంద్రీయ విద్యాలయ భవనం



వనదేవతలకు ప్రత్యేక రైళ్లు

పెద్దబజార్, ఫిబ్రవరి 19: ములుగు జిల్లాలో జరుగుతున్న మేడారం సమ్మక్క, సారలమ్మ వనదేవతల జాతర కోసం జిల్లా నుంచి ప్రత్యేక రైళ్లను కల్పిస్తున్నట్లు అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్‌సూర్యనారయణ తెలిపారు. సోమవారం ఆయన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ, సమక్క, సారలమ్మ జాతరకు కేంద్ర ప్రభుత్వం వివిధ ప్రాంతాల నుంచి వరంగల్‌కు ప్రత్యేక రైళ్లను నడుపుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం భక్తులకు ఇబ్బంది కలుగకుండా వరంగల్ నుంచి జాతర వరకు బస్సు సదుపాయం కల్పించాలని ఎమ్మెల్యే కోరారు.

ఘనంగా శివాజీ జయంతి

- జిల్లా వ్యాప్తంగా శివాజీ విగ్రహాలకు ఘన నివాళులు
- పలు చోట్ల కాషాయ జెండాలతో ర్యాలీ


బోధన్‌లో శివాజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

జిల్లా వ్యాప్తంగా సోమవారం ఛత్రపతి శివాజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. శివాజీ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. కాషాయ జెండాలతో పలు కూడళ్లలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వ్యక్తులు మాట్లాడుతూ.. మహారాష్ట్రలో పుట్టిపెరిగిన ఛత్రపతి శివాజీ గొప్ప పోరాట యోధుడని, శివాజీ ధైర్యసాహసాలు కలవాడని, చిన్నతనంలోనే ప్రజా సంక్షేమం కోసం పాటుపడిన మహా నీయుడని కొనియాడారు. హిందూ ధర్మ సంరక్షణ కోసం ఎనలేని పోరాటం చేశారని, ఆయనను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని పలువురు పిలుపునిచ్చారు.

- న్యూస్ నెట్‌వర్క్, నిజామాబాద్

A VI ANAND FANTASY
From the Director of టైగర్

SUPER HIT నేడే చూడండి



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్

Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

11.00,2.15,6.00,9.15

SVC సంగీత 70 - ఆర్.సి.పురం	SVC ఈశ్వర్ 70 - అత్తాపూర్	SVC శివశక్తి 70 ఎంఎం - కాప్రా
11.00,2.30,6.00,9.00	11.00,2.15,6.00,9.15	11.15,2.30,6.15,9.30
SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్	రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్	శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి
11.15,2.30,6.15,9.30	11.15,2.15,6.15,9.15	11.15,2.30,6.15,9.45

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఐనాక్స్ జిఎస్ఎమ్ - మదీనగూడ	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
10.00,12.30,3.15,5.50,8.30,11.00	10.50,1.50,4.50,7.50,10.50	11.00,2.00,5.00,8.00,11.00
AMB ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	ఐనాక్స్ నెక్లెస్ సత్య - కవాడిగూడ	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
10.25,10.45,1.20,4.15,7.15,10.20	10.30,1.30,7.30,10.30	11.00,2.00,5.00,8.00,11.00
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఐనాక్స్ అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	మిరాజ్ సినిమాస్ - చందానగర్
10.50,1.50,4.50,7.50,10.50	10.40,1.40,4.40,7.40,10.40	11.00,2.00,5.00,8.00,11.00
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	సినీపోలిస్ మంజీరా మాల్ - కూకట్‌పల్లి	లక్ష్మీనరసింహ - మియాపూర్
10.05,2.05,5.05,8.05,11.00	10.00,1.10,7.35,10.45	10.20,1.20,7.50,10.50
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	సినీపోలిస్ సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
10.20,1.20,7.50,10.50	10.00,1.10,7.35,10.45	10.50,1.50,7.50,10.50
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	సినీపోలిస్ మంత్రామాల్ - అత్తాపూర్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
10.40,1.40,4.40,7.40,10.40	10.00,1.10,4.20,7.30,10.40	10.30,1.30,4.30,7.30,10.30
PVR గలేరియా - పంజాగుట్ట	సినీపోలిస్ సుధా - శాలిబండ	మూవీటైమ్ - అమీర్‌పేట
10.30,1.30,5.25,7.50,10.50	10.30,1.40,8.00,11.10	10.30,1.00,4.30,7.00,10.30
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	సినీపోలిస్ డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
10.10,1.10,4.10,7.10,10.10	10.00,1.10,4.20,7.30,10.40	9.00,11.45,2.30,5.15,8.00,10.45
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	టివోలి - సికింద్రాబాద్
10.20,1.20,4.20,7.20,10.20	10.40,1.25,4.25,7.20,10.15	11.15,2.00,4.50,7.50,10.40
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
10.40,1.40,4.40,7.40,10.40	10.50,1.45,4.40,7.35,10.30	11.00,1.50,4.40,7.30,10.30
PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
10.50,1.50,4.50,7.50,10.50	10.45,1.40,4.35,7.30,10.25	11.00,2.15,6.00,9.15
PVR అట్రియమ్ - గచ్చిబౌలి	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	షా షహెన్‌షా - చింతల్
10.50,1.50,4.50,7.50,10.50	10.45,1.40,4.35,7.30,10.25	11.15,2.30,6.15,9.30
PVR ఎస్2 నోము - మల్లాపూర్	ఏషియన్ రాధిక - కాప్రా	మూవీమ్యాక్స్ - మౌలాలి
11.00,2.00,5.00,8.00,11.00	10.45,1.40,4.35,7.30,10.25	9.30,10.30,12.30,1.30,3.30, 1.30,6.30,7.30,9.30,10.30
ఐనాక్స్ జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	జె.పి.సినిమాస్ - చందానగర్
10.40,1.40,4.40,7.40,10.40	10.50,1.45,4.40,7.35,10.30	10.45,1.40,4.35,7.30,10.25
ఐనాక్స్ ఎం.పి మాల్ - కాచిగూడ	ఎంజిఆర్ సినీస్క్వేర్ - నారపల్లి	
10.30,1.30,7.30,10.30	10.50,1.45,4.40,7.35,10.30	

వెంకటరమణ పద్మావతి - కాచిగూడ	గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ	సూపర్ 70 ఎ/సి - బాలాపూర్
11.15,2.30,6.15,9.30	11.15,2.30,6.15,9.30	11.15,2.15,6.15,9.15
ముక్త 35 ఎంఎం ఎ/సి - ఆబిడ్స్	శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ	శ్రీ ప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ
11.30,2.30,6.00,9.15	11.00,2.30,6.00,9.30	11.00,2.00,6.00,9.00
విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి	శ్రీ కృష్ణ 70 ఎ/సి - ఉప్పల్	స్వప్న 70 ఎ/సి - కాటేదాన్
11.45,2.45,6.45,9.45	11.00,2.15,6.00,9.15	11.00,2.15,6.00,9.15
భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి	మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట	శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట
11.30,2.45,6.30,9.45	11.15,2.30,6.15,9.30	11.00,2.00,6.00,9.00
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్	SV సినీస్క్వేర్ 70 - పటాన్‌చెరు	అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్
11.30,2.30,6.30,9.30	11.00,2.00,6.00,9.00	11.00,2.00,6.00,9.00
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్	నర్తకి 70 ఎ/సి - అల్వాల్	సంతోష్ 70 - ఇబ్రహీంపట్నం
11.00,2.00,6.00,9.00	11.30,2.30,6.30,9.30	11.00,2.00,6.00,9.00
తార్నాకా కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్	వైజయంతి 70 ఎ/సి - నాచారం	గణేష్ 70 ఎ/సి - శంషాబాద్
11.00,2.00,6.00,9.00	11.00,2.00,6.00,9.00	11.15,2.15,6.00,9.00
సంపూర్ణ 70ఎంఎం - వనస్థలిపురం	సాయిరంగ 70 ఎ/సి - మియాపూర్	ముకుంద్ 70 - మేడ్చల్
11.00,2.00,6.00,9.00	11.00,2.15,6.00,9.15	11.00,2.00,6.00,9.00
భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల	BR హైటెక్ - మాదాపూర్	
11.00,2.00,6.00,9.00	11.00,2.15,6.00,9.15	

వరంగల్
రాధిక ఎ/సి - వరంగల్
PVR ఎస్2 - వరంగల్
అమృత 70 - హన్మకొండ
శ్రీదేవి - హన్మకొండ
హర్ష కమ. - మహబూబాబాద్
దేవి - జనగాం
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
జయా డీలక్స్ - పరకాల
MRR అశ్విని - తొర్రూరు
లక్ష్మి ఎ/సి - మర్రిపెడ
తిరుమల ఎ/సి - ములుగు
భవాని ఎ/సి - కాజీపేట్

ఖమ్మం
శ్రీ తిరుమల - ఖమ్మం
పూర్ణ - కొత్తగూడెం
సాయి బాలాజీ - సత్తుపల్లి
సత్యభాస్కర్ - మణుగూరు
కళాంజలి - ఇల్లందు
శాంతి ఎ/సి - మధిర
లక్ష్మీశ్రీనివాస - అశ్వారావుపేట
ఉదయభాస్కర్ - భద్రాచలం

కరీంనగర్
మమత 70 - కరీంనగర్
ప్రతిమ - కరీంనగర్
శ్రీనివాస - కరీంనగర్
శ్రీనివాస - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ ఎ/సి - సిరిసిల్ల
సంగీత ఎ/సి - పెద్దపల్లి
శ్రీ రామ సినిమాస్ - సుల్తానాబాద్
SR శ్రీనివాస - మంథని
లక్ష్మి 70 ఎ/సి - మెట్‌పల్లి
లక్ష్మి 70 ఎ/సి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్ - జమ్మికుంట
శ్రీరాజరాజేశ్వర - వేములవాడ

నిజామాబాద్
విజయ్ - నిజామాబాద్
గీతా - నిజామాబాద్
PVR వేణుమాల్ - నిజామాబాద్
PVR సినిమాస్ - ఆర్మూరు
వి. శాంతి - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ

మహబూబ్‌నగర్
తిరుమల - మహబూబ్‌నగర్
వెంకటేశ్వర - మహబూబ్‌నగర్
రామకృష్ణ - షాద్‌నగర్
శ్రీరామ 70 - వనపర్తి
మల్టిప్లెక్స్ - గద్వాల్
మనోహర్ 70 - నారాయణపేట
శ్రీ సాయిరాం - అచ్చంపేట్
రవి 70 - నాగర్‌కర్నూలు
పరమేశ్వరి - కొత్తకోట
అశోక 70 - కల్వకుర్తి
శివసాయి ఎ/సి - ఐజా
వెంకటేశ్వర - అమనగల్
దేవి 70ఎంఎం - జడ్చర్ల
వనయాంబ - ముక్తిహేరు
రాఘవేంద్ర - మక్తల్
వెంకటేశ్వర - కొల్లాపూర్

నల్గొండ
నటరాజ్ - నల్గొండ
వెంకటేశ్వర - మిర్యాలగూడ
విట్లోఫ్ మల్టిప్లెక్స్ - మిర్యాలగూడ
పద్మ ఎ/సి - సూర్యాపేట
తిరుమల - సూర్యాపేట
GHR కాంప్లెక్స్ - కోదాడ
విష్ణురామ్ సినిమాస్ - కోదాడ
శ్రీనివాస - కోదాడ
వసుంధర - భువనగిరి
మల్లేశ్వరి - తిరుమలగిరి
వెంకటేశ్వర - నకిరేకల్
సాయిబాబా - హుజూర్‌నగర్
మనోజ్ 70 - దేవరకొండ
అచ్చిరెడ్డి - హాలియా
శ్రీనివాస 70 - చౌటుప్పల్

ఆదిలాబాద్
మహేశ్వరి - ఆదిలాబాద్
జెమిని - మంచిర్యాల
తిరుమల - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
మహానంద - లక్సెట్టిపేట్

మెదక్
సినీమ్యాక్స్ - మెదక్
వెంకటేశ్వర - సిద్దిపేట
నటరాజ్ - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట్
షోహౌస్ - జహీరాబాద్
సంతోష్ ఎ/సి - గజ్వేల్

రంగారెడ్డి
శిల్పా - వికారాబాద్
శ్రీ తిరుమల - తాండూరు
శ్రీభవాని ఎ/సి - పరిగి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూర్
పూర్ణిమ - రాయచూర్
మురళి - రాయచూర్
కనకదుర్గ - గంగావతి
పద్మావతి 70 - కర్గి
కూడలి సంగమేశ్వర - సింధనూర్
అపర్ణ 70ఎంఎం - మాన్వి
లక్ష్మి వెంకటేశ - దేశాయిక్యాంప్


ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల



- లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్
- PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
- PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి
- PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
- PVR గలేరియా - పంజాగుట్ట
- ఐనాక్స్ జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
- ఐనాక్స్ జిఎస్ఎమ్ - మదీనగూడ
- సినీపోలిస్ సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
- సినీపోలిస్ డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
- సినీ ప్లానెట్ - కొంపల్లి
- ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
- మరియు మీ అభిమాన థియేటర్లలో

CONTACT:9246647336

ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల



ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఐనాక్స్ జిఎస్ఎమ్ - మదీనగూడ	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	ఐనాక్స్ నెక్లెస్ సత్య - కవాడిగూడ	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఐనాక్స్ అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	మిరాజ్ సినిమాస్ - చందానగర్
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	సినీపోలిస్ మంజీరామాల్ - కూకట్‌పల్లి	లక్ష్మీనరసింహ - మియాపూర్
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	సినీపోలిస్ సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	సినీపోలిస్ మంత్రామాల్ - అత్తాపూర్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
PVR గలేరియా - పంజాగుట్ట	సినీపోలిస్ సుధా - శాలిబండ	మూవీటైమ్ - అమీర్‌పేట
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	సినీపోలిస్ డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	స్కైమాల్ - సనత్‌నగర్
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం	టివోలి - సికింద్రాబాద్
PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR అట్రియమ్ - గచ్చిబౌలి	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్
PVR ఎస్2 నోము - మల్లాపూర్	ఏషియన్ రాధిక - కాప్రా	మూవీమ్యాక్స్ - మౌలాలి
ఐనాక్స్ జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	జె.పి.సినిమాస్ - చందానగర్
ఐనాక్స్ ఎం.పి మాల్ - కాచిగూడ	ఎంజిఆర్ సినీస్క్వేర్ - నారపల్లి	మరియు మీ అభిమాన థియేటర్లలో

ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల



ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	AMB ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఐనాక్స్ నెక్లెస్ సత్య - కవాడిగూడ	మిరాజ్ సినిమాస్ - చందానగర్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఐనాక్స్ అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	లక్ష్మీనరసింహ - మియాపూర్
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	సినీపోలిస్ మంజీరామాల్ - కూకట్‌పల్లి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	సినీపోలిస్ సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	సినీపోలిస్ మంత్రామాల్ - అత్తాపూర్	మూవీటైమ్ - అమీర్‌పేట
PVR గలేరియా - పంజాగుట్ట	సినీపోలిస్ సుధా - శాలిబండ	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	సినీపోలిస్ డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	స్కైమాల్ - సనత్‌నగర్
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం	టివోలి - సికింద్రాబాద్
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	సినీ ప్లానెట్ - కొంపల్లి	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PVR అట్రియమ్ - గచ్చిబౌలి	ఏషియన్ రాధిక - కాప్రా	షా షహెన్‌షా - చింతల్
PVR ఎస్2 నోము - మల్లాపూర్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	మూవీమ్యాక్స్ - మౌలాలి
ఐనాక్స్ జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎంజిఆర్ సినీస్క్వేర్ - నారపల్లి	జె.పి.సినిమాస్ - చందానగర్
ఐనాక్స్ ఎం.పి మాల్ - కాచిగూడ	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	మరియు
ఐనాక్స్ జిఎస్ఎమ్ - మదీనగూడ	మిరాజ్ సినిమాస్ - బాలానగర్	మీ అభిమాన థియేటర్లలో


ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల



ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఐనాక్స్ నెక్లెస్ సత్య - కవాడిగూడ	మిరాజ్ సినిమాస్ - చందానగర్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	ఐనాక్స్ అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	లక్ష్మీనరసింహ - మియాపూర్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	సినీపోలిస్ మంజీరామాల్ - కూకట్‌పల్లి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	సినీపోలిస్ సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	సినీపోలిస్ మంత్రామాల్ - అత్తాపూర్	మూవీటైమ్ - అమీర్‌పేట
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	సినీపోలిస్ సుధా - శాలిబండ	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
PVR గలేరియా - పంజాగుట్ట	సినీపోలిస్ డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	స్కైమాల్ - సనత్‌నగర్
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	టివోలి - సికింద్రాబాద్
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	సినీ ప్లానెట్ - కొంపల్లి	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	షా షహెన్‌షా - చింతల్
PVR అట్రియమ్ - గచ్చిబౌలి	ఏషియన్ రాధిక - కాప్రా	లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్
PVR ఎస్2 నోము - మల్లాపూర్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	మూవీమ్యాక్స్ - మౌలాలి
ఐనాక్స్ జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎంజిఆర్ సినీస్క్వేర్ - నారపల్లి	జె.పి.సినిమాస్ - చందానగర్
ఐనాక్స్ ఎం.పి మాల్ - కాచిగూడ	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	మరియు
ఐనాక్స్ జిఎస్ఎమ్ - మదీనగూడ	మిరాజ్ సినిమాస్ - బాలానగర్	మీ అభిమాన థియేటర్లలో

CONTACT NO: 6309706910

ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35 ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్

Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound


రాజధాని 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్	భ్రమరాంబ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి

తార్నాకా కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్	సుష్మ 70 ఎ/సి - వనస్థలిపురం	BR హైటెక్ - మాదాపూర్

ఏసియన్ సత్యం - అమీర్‌పేట్	PVR గలేరియా - పంజాగుట్ట	మూవీటైమ్ - అమీర్‌పేట	ఏషియన్ రాధిక - కాప్రా
PRASADS ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
AMB ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	స్కైమాల్ - సనత్‌నగర్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	Cinepolis మంజీరామాల్ - కూకట్‌పల్లి	జె.పి.సినిమాస్ - చందానగర్
INOX ఎం.పి మాల్ - కాచిగూడ	PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	Cinepolis సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	ఎంజిఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ	PVR అట్రియమ్ - గచ్చిబౌలి	Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్	లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ	PVR ఎస్2 నోము - మల్లాపూర్	Cinepolis సుధా - శాలిబండ	ఏసియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	Cinepolis డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	మిరాజ్ సినిమాస్ - బాలానగర్	టివోలి - సికింద్రాబాద్	షా షహెన్‌షా - చింతల్
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	మిరాజ్ సినిమాస్ - చందానగర్	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	లక్ష్మీనరసింహ - మియాపూర్	సినీ ప్లానెట్ - కొంపల్లి	INIARA వెంకటరమణపద్మావతి - కాచిగూడ
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	మూవీమ్యాక్స్ - మౌలాలి
			మరియు మీ అభిమాన థియేటర్లలో

GEETHA FILM DISTRIBUTORS

ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్

ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

మల్లికార్జున 70 - కూకట్‌పల్లి	మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్	మహాలక్ష్మి 70 ఎంఎం - కొత్తపేట	శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్

ఏసియన్ సత్యం - అమీర్‌పేట్	PVR గలేరియా - పంజాగుట్ట	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
PRASADS ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	స్కైమాల్ - సనత్‌నగర్	జె.పి.సినిమాస్ - చందానగర్
AMB ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	Cinepolis మంజీరామాల్ - కూకట్‌పల్లి	ఎంజిఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	Cinepolis సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్
INOX ఎం.పి మాల్ - కాచిగూడ	PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్	ఏసియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ	PVR ఎస్2 నోము - మల్లాపూర్	టివోలి - సికింద్రాబాద్	ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్	షా షహెన్‌షా - చింతల్
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	లక్ష్మీనరసింహ - మియాపూర్	సినీ ప్లానెట్ - కొంపల్లి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	INIARA వెంకటరమణపద్మావతి - కాచిగూడ
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	మూవీటైమ్ - అమీర్‌పేట	ఏషియన్ రాధిక - కాప్రా	మూవీమ్యాక్స్ - మౌలాలి
			మరియు మీ అభిమాన థియేటర్లలో

SRI VIJAYA FILMS


ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఐనాక్స్ జిఎస్ఎమ్ - మదీనగూడ	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
AMB ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	ఐనాక్స్ నెక్లెస్ సత్య - కవాడిగూడ	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఐనాక్స్ అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	మిరాజ్ సినిమాస్ - చందానగర్
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	సినీపోలిస్ మంజీరామాల్ - కూకట్‌పల్లి	లక్ష్మీనరసింహ - మియాపూర్
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	సినీపోలిస్ సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	సినీపోలిస్ మంత్రామాల్ - అత్తాపూర్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
PVR గలేరియా - పంజాగుట్ట	సినీపోలిస్ సుధా - శాలిబండ	మూవీటైమ్ - అమీర్‌పేట
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	సినీపోలిస్ డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	స్కైమాల్ - సనత్‌నగర్
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం	టివోలి - సికింద్రాబాద్
PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR అట్రియమ్ - గచ్చిబౌలి	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్
PVR ఎస్2 నోము - మల్లాపూర్	ఏషియన్ రాధిక - కాప్రా	మూవీమ్యాక్స్ - మౌలాలి
ఐనాక్స్ జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	జె.పి.సినిమాస్ - చందానగర్
ఐనాక్స్ ఎం.పి మాల్ - కాచిగూడ	ఎంజిఆర్ సినీస్క్వేర్ - నారపల్లి	మరియు మీ అభిమాన థియేటర్లలో

ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల



సప్తగిరి 70 ఎంఎం - ఎ/సి, ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఐనాక్స్ జిఎస్ఎమ్ - మదీనగూడ	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
AMB ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	ఐనాక్స్ నెక్లెస్ సత్య - కవాడిగూడ	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఐనాక్స్ అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	మిరాజ్ సినిమాస్ - చందానగర్
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	సినీపోలిస్ మంజీరామాల్ - కూకట్‌పల్లి	లక్ష్మీనరసింహ - మియాపూర్
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	సినీపోలిస్ సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	సినీపోలిస్ మంత్రామాల్ - అత్తాపూర్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
PVR గలేరియా - పంజాగుట్ట	సినీపోలిస్ సుధా - శాలిబండ	మూవీటైమ్ - అమీర్‌పేట
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	సినీపోలిస్ డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	స్కైమాల్ - సనత్‌నగర్
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం	టివోలి - సికింద్రాబాద్
PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR అట్రియమ్ - గచ్చిబౌలి	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్
PVR ఎస్2 నోము - మల్లాపూర్	ఏషియన్ రాధిక - కాప్రా	మూవీమ్యాక్స్ - మౌలాలి
ఐనాక్స్ జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	జె.పి.సినిమాస్ - చందానగర్
ఐనాక్స్ ఎం.పి మాల్ - కాచిగూడ	ఎంజిఆర్ సినీస్క్వేర్ - నారపల్లి	మరియు మీ అభిమాన థియేటర్లలో



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ అర్వింద్

దేశంలో రాబోయే ఎన్నికలు శివాజీ, ఔరంగజేబు మధ్యనే

ఎడపల్లిలో రైల్వే స్టేషన్‌ను పునరుద్ధరిస్తాం : ఎంపీ అర్వింద్

బోదన్ రూరల్/ఎడపల్లి, ఫిబ్రవరి 19: రాబోయే ఎన్నికలు శివాజీ, ఔరంగజేబు మధ్య జరిగే ఎన్నికలని ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్నారు. సోమవారం ఎడపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన శివాజీ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దాదాపు 400 ఏళ్ల క్రితం జన్మించిన శివాజీ మహారాజ్‌కు నేడు దేశంలో ఏ రాజుకు లేని విగ్రహాలు శివాజీ మహారాజ్‌కు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. 1947లో స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మత ప్రాదిపదికన దేశాన్ని విభజించాలని నాటి ముస్లింలు కోరగా ముస్లింలకు పాకిస్థాన్, బంగ్లాదేశ్ ఇచ్చి వాటిని ఇస్లామిక్ దేశాలుగా ప్రకటించి, మిగిలిన దేశాన్ని హిందూ దేశంగా మార్చక హిందువులకు, దేశానికి, సనాతన ధర్మానికి నాటి పాలకులు అన్యాయం చేశారని ఆయన అన్నారు. నాడు సర్దార్ వల్లాభాయ్ చిన్నచిన్న సామ్రాజ్యాలను యూనియన్‌లో కలపడంతో మనం ఇప్పుడు హిందువులుగా జీవిస్తున్నామని లేకపోతే మన దేశం పాకిస్తాన్‌లో కలిపే వారని ఆయన అన్నారు. దేశంలో ఉన్న హిందువులకోసం సీఏఏ, ఎన్ఆర్‌సిలను అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ చట్టాలు వస్తే బంగ్లాదేశ్ నుంచి వచ్చిన రోహింగ్యాలను వెల్లగొడతారనే భయంతో అడ్డుపడుతున్నారని ఆయన అన్నారు. భారత రాజ్యాంగంలో ఉన్న యునిఫాం సివిల్ కోడ్‌ను మరుగున పెట్టిన ఘనత గత పాలకులదన్నారు. ఇవి అమలు కావాలంటే అభినవ శివాజీ మోదీ అవసరం అన్నారు. గతంలో ఎడపల్లి మండలానికి రూ.30 కోట్ల రూర్బన్ కేంద్ర నిధులు తెచ్చానని, రైల్వే స్టేషన్‌ను పునరుద్ధరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. తన నియోజక వర్గంలో 6 ఫ్లై ఓవర్ బ్రిడ్జి పనులను ప్రారంభించడం జరిగిందని, 7వ ఫ్లై ఓవర్ బ్రిడ్జి ఎడపల్లిలో త్వరలో ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఎడపల్లిలో శివాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేసినందుకు ఆయన గ్రామస్థులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివాజీ విగ్రహదాత కోయ సాంబశివరావు సోదరుడు కోయ వెంకటేశ్వర్ రావు, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి, ఆర్ఎస్ఎస్ ఇందూర్ ప్రముఖ్ సంచాలక్ గురు చరణ్, శివాజీ విగ్రహ ప్రతిష్ఠాపన కమిటీ అధ్యక్షులు రాంచందర్, జడ్పీ ఉపాధ్యక్షురాలు రజితా యాదవ్ తదితరులు ఉన్నారు.

'కరపత్రం వెనక కాంగ్రెస్ నేతల హస్తం'



మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్‌కులచారి

పెద్దబజార్, ఫిబ్రవరి 19: ఎంపీ అర్వింద్ పేరుపై ముద్రించిన కరపత్రాల వెనక ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి తమ్ముడు దేవేందర్‌రెడ్డి హస్తం ఉందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్‌కులాచారి అన్నారు. నగరంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి 45ఏళ్ల రాజకీయ చరిత్ర ఉండి ఎన్నో సార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా పని చేశారన్నారు. ఇన్నేళ్లు అధికారంలో ఉండి వివిధ పదవుల్లో కొనసాగి, ప్రస్తుతం ఎమ్మెల్సీగా ఉండి రైతుల కోసం చేయని పనిని కొడుకు వయసు ఉన్న ఎంపీ అర్వింద్ చేశాడని అన్నారు. ఈ సమావేశంలో పార్లమెంటు కన్వీనర్ గద్దెభూమన్న, మున్సిపాలిటీ ఫ్లోర్‌లీడర్ స్రవంతి రెడ్డి, బీజేపీ నాయకులు పద్మరెడ్డి, నారాయణయాదవ్, రాజశేఖరరెడ్డి, ప్రమోద్‌కుమార్, మాస్టర్ శంకర్, సందీప్, అంబదాస్ పాల్గొన్నారు.

జడ్పీ ఛైర్మన్‌ను కలిసిన సీఈవో, అధికారులు

ఖిల్లా, ఫిబ్రవరి 19: జిల్లా పరిషత్ సీఈవోగా బాధ్యతలు చేపట్టిన ఉషా సోమవారం జిల్లా పరిషత్ ఛైర్మన్ దాదన్నగారి విఠల్‌రావ్‌ను మర్యాదపూర్వకంగా కలిసారు. ఛైర్మన్‌కు పుష్పగుచ్ఛం అందించి శుభ కాంక్షలు తెలిపారు. అదే విధంగా వివిధ జిల్లాల నుంచి బదిలీపై వచ్చిన వివిధ మండలాల్లో బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీఓలు జడ్పీ కార్యలయంలో ఛైర్మన్ దాదన్నగారి విఠల్‌రావ్‌ను కలిశారు.

ఇసుక టిప్పర్ పట్టివేత

ఖిల్లా, ఫిబ్రవరి 19:అక్రమంగా తరలుతున్న ఇసుక టిప్పర్‌ను గనులు, భూగర్భ శాఖాధికారులు పట్టుకున్నారు. ఏడి సత్యనారయణ తెలిపిన వివరాల ప్రకారం అక్రమంగా ఇసుకను రవాణ జరుగుతున్న సమాచారం మేరకు ఒకటో టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో స్పెషల్‌డ్రైవ్ నిర్వహించారన్నారు. టిప్పర్‌ను స్వాధీనం చేసుకుని కేసునమోదుకు ఒకటో టౌన్ ఎస్‌హెచ్‌వోకు అప్పగించి, యజమాని వద్ద రూ.25వేల జరిమాన విధించినట్లు తెలిపారు.

కాకతీయ కాలువలో పడ్డ మహిళలను కాపాడిన యువకులు

మెండోర, ఫిబ్రవరి19: మండల కేంద్రంలో ప్రమాదవశాత్తు కాకతీయ కాఉవలో పడి కొట్టుకుపోతున్న మహిళను యువకుడు కాపాడి ఒడ్డుకు చేర్చాడు. ఈ సందర్భంగా మహారాష్ట్ర నుంచి ఉపాధి నిమిత్తం మెండోర గ్రామానికి వచ్చిన పాలేరు కుటుంబానికి చెందిన మహిళ ప్రమాదవశాత్తు కాకతీయ కాలువలోపడి నీటిలో మునుగుతు తెలుతూ కేకలు వెస్తుండడంతో కాకతీయ కాలువ వేటే గొర్రెల కాపరులు వేల్పుల గొల్ల గంగాధర్ వెళ్తుండడంతో కేకలు వినబడగానే ఆమెను కట్టే సహయంతో ఒడ్డుకు చేర్చి మిగతా ఇద్దరు యువకుల సహయంతో బయటకు తీశారు. కాకతీయ కాలువకు ప్రాజెక్టు నుంచి 3500క్యూసెక్కుల నీటి ప్రవాహం కొనసాగుతుంది. ఈ నీటి ప్రవాహాలలో మహిళను కాపాడిన యువకులు వేల్పుల గొల్ల గంగాధర్‌ని గ్రామస్థులు అభినందించారు.

రేపు సీనియర్ పురుషుల కబడ్డీ జట్ల ఎంపిక

సుభాష్‌నగర్, ఫిబ్రవరి 19: ఈనెల 21వ తేదీన సీనియర్ పురుషుల కబడ్డీ జట్లఎంపికలు నిర్వహిస్తున్నట్లుకబడ్డీ జిల్లా అసోసియేషన్ కార్యదర్శి ఆంద్యాల లింగయ్య తెలిపారు. జిల్లా కేంద్రంలోని డీఎస్ఏ మైదానంలో ఈఎంపికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈఎంపికల్లో పాల్గొనే క్రీడాకారుల బరువు 75కిలోల లోపు ఉండాలని కోరారు. క్రీడాకారులు ఉదయం 9గంటల వరకు మైదానానికి చేరుకోవాలన్నారు. ఎంపికైన క్రీడాకారులను నల్గొండ జిల్లా నాగార్జున సాగర్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు పాల్గొననున్నట్లు తెలిపారు

విద్యుదాఘాతంతో రైతు మృతి

జక్రాన్‌పల్లి, ఫిబ్రవరి19:మండలంలోని మునిపల్లి గ్రామ శివారులో పంట పొలాల్లో విద్యుదాఘా తానికి గురైన మాక్లూర్ మండలం రాంచంద్రపల్లి గ్రామానికి చెందిన కుమ్మరి విజయ్(57) అక్కడికక్కడే మృతి చెందినట్టు ఎస్సై సీహెచ్.తిరుపతి తెలిపారు. ఎస్సై సిహెచ్.తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం మాక్లూర్ మండలం రాంచంద్రపల్లి గ్రామానికి చెందిన కుమ్మరి విజయ్ పొలం మునిపల్లి శివారులో ఉందని తెలిపారు.తన వ్యవసాయ పొలంలో పొలంలో పనులు చేసుకుంటూ ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు వెళ్ళగా విద్యుత్‌షాక్ తగిలి కుమ్మరి విజయ్ అక్కడికక్కడే మృతి చెందినట్టు ఎస్సై తెలిపారు. ఈ మేరకు సోమవారం మృతుని కోడలు కుమ్మరి అనన్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్టు ఎస్సై తెలిపారు.

యువత ఛత్రపతి శివాజీని ఆదర్శంగా తీసుకోవాలి



నగరంలో శివాజీ విగ్రహానికి నివాళ్లు అర్పిస్తున్న మేయర్



ఉప్లూర్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి

సుభాష్‌నగర్, ఫిబ్రవరి 19: ఛత్రపతి శివాజీమహారాజ్ అడుగుజాడల్లో యువత నడవాలని నగర మేయర్ దండు నీతూకిరణ్ అన్నారు. నగరంలోని ఆర్ఆర్‌చౌరస్తాలో గల ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మహారాజ్‌ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. మరాఠ సామ్రా జ్యాన్ని మొగల్ సామ్రాజ్యాన్ని ఎదిరించాడని కొనియాడారు. పరిపాలన విభాగంలో కూడా శివాజీ భారతదేశ రాజుల్లో అగ్రగన్యుడన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు సిర్పరాజు, దండు శేఖర్, బీజేపీ నాయకులు అంబదాస్ తదితరులు పాల్గొన్నారు.

బోధన్‌రూరల్: యువత ఛత్రపతి శివాజీని ఆదర్శంగా తీసుకోవాలని హిందూ ధర్మ రక్షణకై ప్రతి ఒక్కరూ పాటుపడాలని బోధన్ మున్సిపల్ ఛైర్మన్ తూముపద్మ శరత్‌రెడ్డి,మల్లారం పిట్లకృష్ణ మహారాజ్‌లు అన్నారు. సోమవారం బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో హిందూ ఉదయ సామ్రాట్ ఛత్రపతి శివాజీ మహారాజ్ 394వ జయంతి వేడుక లను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ విగ్రహానికి పూల మాలలు వేశారు.ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను బోధన్ మండలం లోని ఎరాజ్‌పల్లి,కల్దుర్కి, సాలూర మండలంతో పాటు పలు గ్రామాలలో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, విగ్రహ వ్య వస్థా పకులు పసులోటి గోపి కిషన్, వేద పండితులు ప్రవీణ్ మహా రాజ్,పట్టణ సీఐ వీరయ్య,శివసేన అధ్యక్షుడు గౌతమ్‌గౌడ్‌తో కౌన్సిలర్లు పాల్గొన్నారు.

బోధన్ రూరల్/ఎడపల్లి: బోధన్ నియోజకవర్గంలోని ప్రతీ గ్రామ గ్రామాన ఛత్రపతి శివాజీ విగ్రహాలను ఏర్పాటు చేస్తామని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు కోల ఇంద్రకరణ్, పార్టీ నాయకులు సంగం, బక్క లక్ష్మన్, కొండెంగల పెద్ద గంగారాం, వెంకటేశం, మల్కన్న, ప్రశాంత్, బన్ని, తరుణ్, వెంకటేశ్ గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

వర్ని: మండల కేంద్రంలో సోమవారం ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఛత్రపతి శివాజీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వెలగపూడి గోపాల్, శ్రీనివాస్, బ్రహ్మజీ, రవి, ప్రవీణ్, రమేష్, భాస్కర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రెంజల్: మరాఠా సామ్రాజ్య యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకుని సోమవారం మండలంలోని రెంజల్ సాటాపూర్, తాడ్‌బిలోలి, బోర్గాం, నీలా, కందకుర్తి, దూపల్లి, కళ్యాపూర్, వీరన్న గుట్ట గ్రామాలలో శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాయకులు రాజు, రమేష్, హన్మంత్ రెడ్డి, శివ, లక్ష్మణ్, వికాస్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దబజార్: ఛత్రపతి శివాజీ ఆశయాల కోసం కృషి చేయాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య అన్నారు. ఈ సమావేశంలో భూమన్న, శివకుమార్, రాజు, మల్లేష్ పాల్గొన్నారు.

మోపాల్:మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం శివాజీ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని మంచిప్ప గ్రామంలో ఇందూరువాహిణి అధ్యక్షుడు భాస్కర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఛత్రపతి శీవాజి మహారాజ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్, తదితరులు పాల్గొన్నారు.

రుద్రూరు: రుద్రూరు మండల కేంద్రంతో పాటు అంబం తదితర గ్రామాలలో భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో సోమవారం ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో భజరంగ్‌దళ్, విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు పాల్గొన్నారు.

మోస్రా: మండల కేంద్రంతో పాటు తిమ్మాపూర్, గోవూర్, చింతకుంట గ్రామాలలో సోమవారం ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పోచారం సురేందర్ రెడ్డి గోవూర్ గ్రామంలోని శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల యువకులు, వీహెచ్‌పీ కార్యకర్తలు ఉన్నారు.

నవీపేట: మరాఠ యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను సోమవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. నవీపేటలో జరిగిన కార్యక్రమంలో కృష్ణ, వంశీమోహన్, శ్రీనివాస్‌గౌడ్, గణేష్, అరవింద్, భూషణ్, భానుచందర్, ప్రవీణ్,ఎంపీటీసీ, తదితరులు పాల్గొన్నారు.

భీమ్‌గల్‌రూరల్: ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా సోమవారం వేల్పూర్ లో బాల్కొండ నియోజక ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అన్ని పక్షాల నాయకులు, యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి:మండలంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బాస్కర్‌రెడ్డి, ప్రదీప్, ప్రవీన్, జగదీష్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

ముప్కాల్:ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా హిందు సామ్రాజ్య స్థాపన దినోత్సవాన్ని బాల్కొండ, ముప్కాల్ మండలాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, వివిద యువజన సంఘాల సభ్యులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

మాక్లూర్:మండలంలోని మామిడిపల్లి గ్రామంలో శివాజీ యూత్ ఆధ్వర్యంలో సోమవారం ఛత్రపతి శివాజీ ఉత్సవాలను ఘనంగా నిర్వహిం చారు.ఈకార్యక్రమంలో అధ్యక్షుడు ప్రభాకర్, మాజీసర్పంచ సంతోష్, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు రాజు, ప్రభు, తదితరులు పాల్గొన్నారు.

మోర్తాడ్: మండలంలోని తిమ్మాపూర్, మోర్తాడ్ గ్రామాలలో హిందు సామ్రాట్ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా జరు పుకున్నారు.ఈ కార్యక్రమంలో తాజామాజీసర్పంచ్ గడ్డం చిన్నారెడ్డి, సొసైటీ ఛైర్మన్ బద్దం అశోక్‌రెడ్డి, గ్రామ యువకులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి: మొఘల్ సామ్రాజ్య విస్తీర్ణకు అడ్డుకట్టవేస్తూ పోరాటాలు సాగిస్తు ధైర్యానికి మారుపేరుగా వీరత్వానికి స్ఫూర్తిగా నిచిన వ్యక్తి ఛత్రపతి శివాజీ మహారాజ్ అని బాల్కొండ ఎమ్మెల్యే మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు.కార్యక్రమంలో మండల బీఆర్ఎస్‌అధ్యక్షుడు రేగుంట దేవేందర్,బద్దం చిన్నారెడ్డి, బీఆర్ఎస్‌నాయకులు, పాల్గొన్నారు.

నిజామాబాద్‌అర్బన్:ఛత్రపతి శీవాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకుని సోమవారం ధర్పల్లి మండల కేంద్రంలోని శీవాజీ విగ్రహానికి మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత పూలమాల వేసి నివాళ్లులు అర్పించారు.

డిచ్‌పల్లి: మండలంలోని సుద్దపల్లిలో గత ఏడాది నూతనంగా నిర్మించిన శివాజీ విగ్రహం వద్ద బీజేవైఎం ప్రధాన కార్యదర్శి పానుగంటి సతీశ్ ఆధ్వర్యంలో సోమవారం శివాజీ జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో శివాజీ సంఘ ప్రతినిధులు భూషన్, మహేందర్, సాయిలు, క్రాంతి కుమార్, ప్రవీణ్ రెడ్డి, లక్ష్మరెడ్డి, పాల్గొన్నారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.

డొంకేశ్వర్: ప్రతీ పౌరుడు దేశం కోసం ఛత్రపతి శివాజీ మహారాజ్ స్ఫూర్తితో పోరాడాలని ఆయన చూపిన మార్గంలో యువత ముందుకు సాగాలని ఎస్సై రాహుల్ అన్నారు. సోమవారం డొంకేశ్వర్ మండంలోని అన్నారం గ్రామంలో ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. బంగారు భవిష్యత్ కోసం యువత సన్మార్గంలో ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సంజీవ్, రాములు, సాయికృష్ణ, వంశీ, గణేష్ పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

నిజామాబాద్‌అర్బన్, ఫిబ్రవరి 19:ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని క లెక్టర్ రాజీవ్‌గాంధీహన్మంతు అధికారులకు ఆదేశించారు. ప్రభుత్వం ప్రజావాణిపై ప్రత్యేక దృష్టి పెట్టినందున ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించేలా అధికారులు కృషి చేయాలన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో 88 దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్, నిజామాబాద్ ఆర్డీవో రాజేంద్ర కుమార్, డీపీవో చక్రవర్తితరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

● సరిహద్దు సమస్యలను పరిష్కరించాలి

జాన్కంపేట, పచ్చలనడ్కుడ గ్రామాల మధ్యఉన్న సరిహద్దు సమస్యలను పరిష్కరించాలని జాన్కంపేటకు చెందిన గ్రామస్థులు వందలాది మంది ఉదయం 10గంటలకే కలెక్టరేట్ వద్దకు వచ్చి గేట్ వద్ద బైఠాయించారు. సుమారు 2గంటలపాటు అక్కడి నుంచి వారు కదలకపోవడంతో కలెక్టరేట్ లోకి వెళ్లే సిబ్బంది బైటే వేచి ఉండాల్సి వచ్చింది. కలెక్టర్ బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులపై అధికారులకు తెలియజేయడంతో నిజామాబాద్ ఏసీపీ రాజావెంకటరెడ్డి తమ సిబ్బందితో హుటాహుటిన గేట్ వద్దకు చేరుకున్నారు.



వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు

నిరసన తెలుపుతున్న వారిలో కొందరిని కలెక్టరేట్‌లోకి అనుమతించారు. లోపలికి వచ్చిన గ్రామస్థులు ప్రజావాణిలో బైఠాయించారు. అక్కడ ఉన్న అధికారులు వారికి సముదాయించి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో వారు వెనుతిరిగారు.

సంక్షిప్త సమాచారం

జేపీనడ్డాను కలిసిన జ్ఞానేందర్

● నిజామాబాద్ నుంచి ఎంపీగా పోటీ చేసే అవకాశం ఇవ్వాలని వినతి

నిజామాబాద్ అర్బన్, ఫిబ్రవరి 19: బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాను ఢిల్లీలో నగరానికి చెందిన ప్రముఖ వ్యాపారీ మంచాల జ్ఞానేందర్ మర్యాద పూర్వకంగా కలిశారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ తరఫున నిజామాబాద్ నుంచి ఎంపీగా పోటీ చేసే అవకాశాన్ని కల్పించాలని జ్ఞానేందర్ జేపీ నడ్డాకు కోరారు.

ప్రభుత్వ భూమిని కాపాడాలని కలెక్టర్‌కు వినతి

డొంకేశ్వర్, ఫిబ్రవరి 19: డొంకేశ్వర్ మండల కేంద్రంలో ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలను తొలగించి కంచె వేసి ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరుతూ డొంకేశ్వర్ సర్వసమాజ్ కమిటీ సభ్యులు సోమవారం కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతుకు ఫిర్యాదు చేశారు. ప్రధాన రోడ్డుకు అనుకొని ఉన్న ప్రభుత్వ భూమిలో కొంత మంది వ్యక్తులు అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని హద్దులు గుర్తించి భూమిని కాపాడాలని కోరారు. భూమిని ప్రభుత్వం స్వాధీనపర్చుకొని హద్దులు గుర్తించి కబ్జాకు గురికాకుండా ప్రభుత్వ భూమి అని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రామాగౌడ్, గంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తాళ్లరాంపూర్ సొసైటీ ఫంక్షన్‌హాల్ ఆన్‌లైన్ రీ టెండర్ ఆహ్వానం

ఏర్గట్ల, ఫిబ్రవరి 19: మండలంలోని తాళ్లరాంపూర్ సొసైటీకి సంబంధించిన ఫంక్షన్‌హాల్ ఆన్‌లైన్ రీ టెండర్‌కు ఆహ్వానిస్తున్నట్లు సొసైటీ ఛైర్మన్ పెద్దకాపుల శ్రీనివాస్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. గతంలో నిర్వహించిన టెండర్‌లో కొనుగోలు చేసేందుకు ఎవరు ముందుకు రాకపోవడంతో రీ టెండర్ నిర్వహిస్తున్నామని, ఆన్‌లైన్ టెండర్‌లో పాల్గొనే అభ్యర్థులు పది రోజుల్లో అనగా ఈ నెల తేది 20 నుంచి తేదీ 29 వరకు జిల్లా సహకార అధికారి కార్యాలయంలో ఎన్ శ్రీనివాస్ రావు గారిని సంప్రదించి టెండర్‌లో పాల్గొనాలని కోరారు.

ఖిల్లా రామాలయంలో బ్రహ్మోత్సవాలు ప్రారంభం



డిచ్‌పల్లి, ఫిబ్రవరి 19: చరిత్రాత్మక ఖిల్లా డిచ్‌పల్లి రామాలయంలో కల్యాణం బ్రహ్మోత్సవాల్లో భాగంగా మొదటి రోజు సోమవారం మాఘశుద్ధ ఏకాదశి పురస్కరించుకొని ఆలయ ప్రాంగణంలో వేదబ్రాహ్మణులు పున్య వచనం, అంకురార్పణం, ముత్సం గ్రహణం, అఖండదీపారాధన,రక్ష బంధనం, నివేదన, హారతి మంత్రపుష్పం, వంటి కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు సుమీత్ శర్మ దేశ్‌పాండె ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త గజవాడ రాందాస్ గుప్తా, ఆలయ కమిటీ ఛైర్మన్ జంగం శాంతయ్య, డైరెక్టర్‌లు గడ్డం నర్సరెడ్డి, సున్నం పోశెట్టి, సుర మాధురి, ఆసధి జీతేందర్, వీడీసీ సభ్యులు సాయిలు, చిన్న సాయిలు, మాజీ సొసైటీ ఛైర్మన్ గజవాడ జైపాల్, మాజీ సర్పంచ్ సుదర్శన్, ఏజీ దాస్, మాజీ సర్పంచ్ రాధ కిష్టరెడ్డి, లింగం, సాగర్, భక్తులు పాల్గొన్నారు.

ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

గ్రామీణ ప్రజలు మూఢ నమ్మకాలు నమ్మొద్దు

సాలూర, ఫిబ్రవరి 19: గ్రామీణ ప్రజలు మూఢనమ్మకాలు నమ్మవద్దని ఉషోదయ డిగ్రీ కళాశాల విద్యార్థులు గ్రామస్తులకు అవగాహన కల్పించారు. సోమవారం బోధన్ మండలంలోని చిన్నమావంది గ్రామంలో కళాశాల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ వేసవికాల శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రజల వసతులపై సర్వే నిర్వహించారు. పచ్చదనం పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి సుధాకర్, మాజీ సర్పంచ్ సింగారి పోశవ్వ, ప్రిన్సిపాల్ గంగాధర్, ఎన్ఎస్ఎస్ అధికారులు శ్రీకాంత్, నాగరాజు, గ్రామ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ శివ, మాజీ ఉప సర్పంచ్ రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆటో, బైక్ ఢీ.. పలువురికి గాయాలు

మోపాల్, ఫిబ్రవరి 19:మోపాల్ పోలీసు స్టేషన్ పరిధిలోని బోర్గాం (పి) గ్రామ శివారులో సోమవారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో పలువురికి తీవ్రగాయాలు కాగ ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. నిజామాబాద్ నుంచి చిన్నాపూర్ వెళ్తున్న ఆటోను బైక్‌పై వెళ్తున్న వ్యక్తి ప్రదీప్ అతివేగంగా నడుపుతూ ఆటోను దాటి, తిరిగి ఎదురుగా వచ్చి ఆటోను ఢీ కొట్టాడు. ఈ ఘటనలో ఆటోలో ప్రయాణిస్తున్న పలువురు మహిళలకు తీవ్రగాయాలు అయ్యాయి.ఈ ప్రమాదంలో బైక్‌పై వెళ్తున్న ప్రదీప్‌కు తీవ్రగాయాలు అయ్యాయి. స్థానికులు వెంటనే 108అంబులెన్స్ సమాచారం అందించారు. అంబులెన్స్‌లో వారిని చికిత్స నిమిత్తం జిల్లా కేంద్ర ఆస్పత్రికి తరలించారు. మోపాల్ పోలీసు స్టేషన్ ఎస్ఐ గంగాధర్ కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కుక్కలను చంపిన వారిపై ఫిర్యాదు

ఆర్మూర్‌టౌన్, ఫిబ్రవరి19: మండలంలోని మచ్చర్ల గ్రామంలో 33కుక్కలను చంపిన వారిపైబ్రిత్ ఎనిమల్ రిస్క్ హోం ఫౌండర్ మెద్చల్ జిల్లాకు చెందిన సరజ సాయిశ్రీ సోమవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇటీవల గ్రామంలో కుక్కల బెడద విపరీతంగా ఉండడంతో వాటికి విషప్రయోగం చేసి చంపారని సర్పంచ్, గ్రామ కార్యదర్శితో పాటు మరికొందరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాని ఫిర్యాదులో పేర్కొన్నారు.



చికెన్ ధరలు



రకం	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	రూ.140	రూ.215	రూ. 240
వెన్‌కాబ్(కిలో)	రూ.145	రూ.220	రూ. 250



బంగారం ధరలు

బిస్కెట్ (10 గ్రా.)	ఆర్నమెంట్(10 గ్రా.)	వెండి(10 గ్రా.)
రూ.64,200	రూ.59,200	రూ.755

సినిమా గైడ్ నిజామాబాద్

పీవీఆర్ మల్టీప్లెక్స్..

స్క్రీన్-1 : మదమే వెట్ (ఇంగ్లీష్) (12.20)
: తేరి బాతోన్‌మే అయిసాఉల్జాదీయా (3.00)
: ఓయ్ (6.10)
: ఊరుపేరు భైరవకోన (9.40)
స్క్రీన్-2 : ఈగల్ (12.00, 10.00)
: హనుమాన్ (3.20, 6.40)
స్క్రీన్-3 : రాజధాని ఫైల్స్ (1.00)
: మదమే వెట్-ఇంగ్లీష్ (4.20, 10.05)
: శివరాయాంచ చావ (మరాఠి) (7.00)
స్క్రీన్-4 : ప్రవీణ్ ఐపీఎస్ (12.50)
: ఊరుపేరు భైరవకోన (4.20)
: మదమే వెట్-ఇంగ్లీష్ (7.20)
: తేరి బాతోన్‌మే అయిసాఉల్జాదీయా (10.00)

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్..

స్క్రీన్-1 : ఊరుపేరు భైరవకోన (1.40, 7.35, 10.30)
: హనుమాన్ (4.30)
స్క్రీన్-2 : ఈగల్ (10.00, 10.30)
: ఓయ్ (1.00, 4.10, 7.20)
స్క్రీన్-3 : ఈగల్ (1.30, 4.30, 7.30)
: హనుమాన్ (10.30)



దేవి : హనుమాన్ (11.15, 2.15, 6.15, 9.15)
లలితమహాల్ : ఈగల్ (11.15, 2.15, 6.15, 9.15)
నటరాజ్ : రాజధాని ఫైల్స్ (11.15, 2.15, 6.15, 9.15)
విజయ్ : ఊరుపేరు భైరవకోన (11.15, 2.15, 6.15, 9.15)

- నిజామాబాద్ అర్బన్